నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

18 ఆగస్టు 2025 పేజీలు : 08

సోమవారం



## కస్టమర్లకు మంచి సేవలు అందించాలి

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మదీన వాచ్ కంపెనీ కస్టమర్లకు మంచి సేవలు అందించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరులోని గాంధీ బొమ్మ సర్కిల్‌లో ఉన్న మదీన వాచ్ పునః ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మదీన వాచ్ షోరూం వద్దకు చేరుకున్న ఎంపీకి మదీన వాచ్ అధినేత ఇంతియాజ్ స్వాగతం పలికారు. అనంతరం షోరూంను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మదీనా వాచ్ షాప్ పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. 1965లో ఇంతియాజ్ తండ్రి ఇస్మాయిల్ నెల్లూరు కేంద్రంగా స్థాపించిన మదీనా వాచ్.. నేడు రాష్ట్రమంతా విస్తరించడం

-మిగతా 2లో

కూటమి ప్రభుత్వంలో..

## మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు

**వైసీపీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రోజురోజుకి మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితరెడ్డి ఆరోపించారు. ఆదివారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు

-మిగతా 2లో

గంజాయి అక్రమ రవాణాపై

## పోలీసులు ఉక్కుపాదం

- పోలీసులకు అభినందించిన మంత్రి నారాయణ
- అసాంఘిక కార్యకలాపాల విషయంలో నిబంధనలను మరింత కఠినతరం చేయాలని జిల్లా ఎస్పీకి సూచించిన మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో జరిగిన గంజాయి అక్రమ రవాణా అరికట్టే విషయంలో పోలీసుల పనితీరును రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అభినందించారు. ఆదివారం గంజాయి స్మగ్లర్ దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న ఈగల్ టీమ్ కానిస్టేబుల్ పటాన్ ఫిరోజ్ ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. నెల్లూరులో గంజాయితో కారులో పారిపోయేందుకు

-మిగతా 2లో


రైతులకు అండగా

# కూటమి ప్రభుత్వం



- 14 నెలల్లోనే సూపర్ సిక్స్ పథకాల అమలు
- సొసైటీలు అన్నదాతలకు ఉత్తమ సేవలందించాలి
- రైతు బాగుంటేనే రాష్ట్రం దేశం బాగుంటాయి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అన్నం పెట్టే అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేటలో ఉన్న అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. సొసైటీ చైర్మన్, డైరెక్టర్లుగా ప్రమాణం స్వీకారం చేసిన వారు రైతులకు ఉత్తమసేవలు అందించాలని ఆమె అన్నారు. అమరేంద్రరెడ్డికి ఎలక్షన్ టైంలో మంచి పదవి ఇవ్వాలని ఆలోచించామని, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అని, అందుకే సొసైటీ చైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవతో రైతుల ఖాతాలో నగదు జమ చేశారని, తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఇటీవల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మాట నిలబెట్టుకున్నారని వెల్లడించారు. సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు, ఆక్వా సాగు అధికంగా ఉన్న ప్రాంతాల్లో రైతులకు చేపల మేతలు కూడా సొసైటీ అందిస్తుందని చెప్పారు. కొత్త చైర్మన్ రైతుల అవసరాలను దృష్టిలో రైతుల ప్రయోజనాలను కాపాడుతూ అభివృద్ధికి పాటు పడతారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బ్యాంక్ చైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి, డైరెక్టర్ పెనుబల్లి కృష్ణ చైతన్య, డైరెక్టర్ శూదలగుంట ప్రేమలత, జడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు పవన్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రావిళ్ళ వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు సేవలు అందించి..

## మంచి పేరు తీసుకురావాలి

- వైభవంగా కామాక్షితాయి మల్లేశ్వర స్వామి ఆలయ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం
- ఆలయాల సంరక్షణ ధర్మానికి బలం
- దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆదివారం ఇందుకూరుపేటలోని శ్రీ కామాక్షితాయి మల్లేశ్వరస్వామివారి ఆలయ చైర్మన్‌గా భాస్కర్ నాయుడు, 9మంది సభ్యులతో కమిటీ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

-మిగతా 2లో

## గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కండి

**రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటిలో రూ. 1.20కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలవేళ మాత్రమే పార్టీ జెండాలు. ఎన్నికలు లేనివేళ గ్రామ అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుదామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తవెల్లంటి గ్రామ అభివృద్ధికి రూ. 2.08కోట్ల నిధులు కేటాయించామని ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే కొత్తవెల్లంటి గ్రామానికి ఇంకా కావలసిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, సర్పంచ్, ఎంపీటీసీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలి





*(మొదటి పేజీ తరువాయి)*

ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ప్రశాంతమ్మకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ముఖ్యనాయకులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్‌గా తాళ్లూరు భాస్కర్ నాయుడు, 9 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. దాదాపు 100 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ స్వామివారు.. ఇక్కడి ప్రజలను నిత్యం సంరక్షిస్తుంటారని, ఇలాంటి ఆలయ చైర్మన్‌గా, కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి ఎక్కడా ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు. స్వామివారి ఆలయం మరింత అభివృద్ధి జరగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఆలయాల పరిరక్షణే.. ధర్మానికి బలమని, ధర్మం ఉన్నంత కాలం.. ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. ఆలయాల అభివృద్ధి ద్వారా.. సంస్కృతిని పరిరక్షించుకోవచ్చని, రాబోయే తరాలకు అందించవచ్చన్నారు. మన సంకల్పం ఎంత గొప్పది అయితే.. దేవుడు అంత గొప్పగా సాయం చేస్తాడని చెప్పారు. కూటమి ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి ఇప్పటికే రూ.100కోట్లు కేటాయించిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచారన్నారు. రాష్ట్రంలో దాదాపు 5,600 దేవాలయాలకు ఈ నిధులను అందిస్తున్నారని వివరించారు. ఆలయాలలో పనిచేసే అర్చకులకు రూ.15వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.20వేలు ఇస్తున్నారని, రాష్ట్రంలోని 16 ప్రధాన దేవాలయాలలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కాబట్టి ఆలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు సాగి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ భాస్కర్ నాయుడు, ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రావిళ్ళ వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, సూదలగుంట నాగార్జున నాయుడు, దేవి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, పముజుల రవి, మాదాల రమేష్ నాయుడు, చెన్నయ్య, దేవస్థాన కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో.. మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు

*(మొదటి పేజీ తరువాయి)*

చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఆటంకం కలగలేదని మహిళల మాన ప్రాణాలకి భద్రత ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా మహిళలకు ఆ భద్రత భావం కలుగుతుంద న్నారు. స్కూళ్లలో గాని, గ్రామాల్లో గాని, పట్టణాల్లో గాని, హాస్పిటల్లో, ఉద్యోగం చేసుకునే ప్రదేశాలలో మహిళలకు భద్రత లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కంప్లైంట్ చేసినా, మహిళల సమస్యలను పట్టించుకునేందుకు పోలీసుల దగ్గర టైం లేదని పేర్కొన్నారు. పోలీసులకు ఎంతసేపటికి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేద్దామా, ప్రసన్నకుమార్‌రెడ్డిని అరెస్ట్ చేద్దామా! లేకపోతే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై కేసులు పెడుదామా అనే ఆలోచన తప్ప శాంతి భద్రతలను కాపాడాలనే ఆలోచన రావడం లేదని పేర్కొన్నారు. కూటమి నేతలు మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి ఎక్కడైనా మాట్లాడగలుగుతున్నారాని ప్రశ్నించారు. నెల్లూరులోని కూటమి నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్ వేసుకున్నారా, వాళ్ళు డై వేసుకున్నారా, లేకపోతే వాళ్ళు ఏ బ్రాండ్ డై వేసుకున్నారు. అలాంటివి ముఖ్యం తప్ప రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న అత్యాచారాలపై మాట్లాడే వారు లేకపోయారన్నారు. రాష్ట్రంలో పోలీసులు తీసుకుంటున్న రక్షణ చర్యలు వారిని హింసించే వారిని ఎలా శిక్షిస్తున్నారో చెప్పడం లేదని వివరించారు. కూటమి ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యే నుంచి, టిడిపిలో పనిచేసే ఒక కార్యకర్తకు కూడా రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. కూటమి పార్టీకి సంబంధించిన మహిళలే బయటికి వచ్చి మాపై ఆరాచకాలు జరుగుతున్నాయన్న పట్టించుకునేటువంటి నాధుడే లేదని పేర్కొన్నారు. జగనన్న పరిపాలనలో ఆ దిశ యప్ ద్వారా మహిళలకు ఆపద కలిగితే వెంటనే చర్యలు తీసుకునేవారు. కూటమి ప్రభుత్వంలో దిశా యాప్‌ను కాపీ కొడుతూ, శక్తి యప్ తీసుకొనివచ్చారు దాని వల్ల మహిళలకు ఉపయోగం లేదు, మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారు. మహిళలపై ఎన్ని అగాయిత్యాలు జరుగుతున్నా గాని పట్టించుకునేటువంటి అవకాశమే లేదన్నారు. ఎంత మంది ఎమ్మెల్యేల మీద మహిళలు ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు పట్టించుకుంటున్నారా! కనీసం విచారణ అయినా జరుగుతుందాని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వపు నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ మహిళల బాధలను సైతం పక్కదోవ పట్టిస్తున్నారు. ఎక్కడ మహిళలు పూజించబడుతారో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలని వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం డిమాండ్ చేస్తుంది మహిళలపై ఆగాయిత్యాలకు పాల్పడేవారు ఎవరైనా సరే తక్షణమే వారిపై కఠినచర్యలు తీసుకొని మహిళలకు భద్రత కల్పించాలి లేనిపక్షంలో పోరుబాట పడుతామని హెచ్చరించారు.

# కస్టమర్లకు మంచి సేవలు అందించాలి

*(మొదటి పేజీ తరువాయి)*




గొప్ప విషయమన్నారు. 60 ఏళ్లుగా ప్రజలకు మంచి క్వాలిటీ వాచ్‌లను అందిస్తోందని చెప్పారు. ఇస్మాయిల్ 3షాపులు ఏర్పాటు చేస్తే.. ఇంతియాజ్ తన ఆలోచనలతో వ్యాపారాన్ని విస్తరించి ఇప్పుడు 13 షాపులు ఏర్పాటు చేశారన్నారు. వాచ్ అంటే మదీనాకు వెళ్లాలనేలా ప్రజల్లో ఒక నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని చెప్పారు. బ్రాండెడ్ వాచ్‌లు నిత్యం అందుబాటులోకి తెస్తూ.. క్వాలిటీ సర్వీస్ అందిస్తున్నారన్నారు. ఇంతియాజ్ ఇద్దరు కుమారులు వాచ్‌ల రంగంలో కాకుండా తమకు ఇష్టమైన రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని, కస్టమర్లకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై..

# పోలీసులు ఉక్కు పాదం

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రయత్నించిన స్మగ్లర్ సూర్యప్రకాశ్‌ను అడ్డుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడ్డ ఫిరోజ్ కు అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. కారును వెంబడించి చాకచక్యంగా స్మగ్లర్ ను అదుపులోకి తీసుకున్న సీఐ సాంబశివరావు ను, కానిస్టేబుల్ ఫిరోజ్‌ను మంత్రి నారాయణ అభినందించారు. గంజాయి రవాణా, అమ్మకంపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని మంత్రి తెలిపారు. ఈగల్ టీమ్ ద్వారా రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాల రహితంగా మారుస్తామని మంత్రి నారాయణ భరోసా వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాల విషయంలో జిల్లా పోలీసులు మరింత కఠిన తరంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు.

# నూతన కమిటీ ఎన్నిక




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్ ఏసీ హాల్లో ఆదివారం నూర్ భాషా బీసీ ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూర్ బాషా (బిసి) దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాబర్ జాన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఖాజా రహంతుల్లా, కాలేషా, ప్రధాన కార్యదర్శిగా ఖాజా మస్తాన్, ట్రెజరర్‌గా మస్తాన్ సాహెబ్‌తోపాటు పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు టౌన్ అధ్యక్షులుగా హుస్సేన్, టౌన్ జనరల్ సెక్రటరీగా హబీబ్ యూత్ అధ్యక్షుడిగా సుభాన్ జనరల్ సెక్రటరీగా అక్బర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో నూరు బాషా బిసి ముస్లిం సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. నూర్ భాషాలకు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని వస్తే ముందుండి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం సాహెబ్ పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషెంట్ కుటుంబానికి ఆర్థికసాయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎనిమిదో వార్డులో నివాసం ఉంటున్న జలదంకి శివకుమార్‌కి క్యాన్సర్ వలన ఆర్థిక సోమత లేక అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు అమర యాదిగిరి సుబ్బరాయుడు గుప్తా సహకారంతో ఆదివారం స్థానిక ఏవీఎస్ కళ్యాణ మండపం నందు 45వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు తట్టవర్తి రమేష్ వారి కుటుంబానికి 5000 రూపాయలు మొత్తం 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కలిపి శివకుమార్ కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం ఆర్థిక సహాయం చేసిన దాత లైన తటవర్తి రమేష్, అమరా యాదగిరి సుబ్బరాయుడు గుప్తాకు ప్రత్యేక కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక సాయం చేసినదాతలు బలస ప్రసాద్, బొగ్గవరపు రవీంద్ర, చీదెళ్ళ కిషోర్, జొన్నలగడ్డ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## అర్జీల పరిష్కార సమాచారం కోసం..

# కాల్ సెంటర్ నెంబర్ 1100 : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజనల్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏదశలో వుందో సమాచారం తెలుసు కోవటం కోసం కాల్ సెంటర్ నెంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇద్దరు బైక్ దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పాత మల్లారెడ్డి డాబా సమీపాన ఇద్దరు బైక్ దొంగలను ఆదివారం అరెస్ట్ చేశారు.వివరాలు లోకి వెళితే.. గత మే నెల 9వ తేదీ పొదలకూరు రోడ్డు నందు గల హెచ్‌ఆర్ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న టిఫిన్ అంగడి వద్ద పి మునిశేఖర్ సదాశివపురం గ్రామం ఏర్పేడు మండలం అను వ్యక్తి తన బైక్ యమహా క్రాక్స్ ఏపీ03 బిఆర్4494ను పార్కింగ్ చేసి టిఫిన్ తిని వచ్చేసరికి ఫిర్యాదు 30వేలు విలువ చేసే బైక్ కనిపించనట్లు తన బైక్ ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించినట్లు నిర్ధారించుకొని ఆ విషయం ఫిర్యాది వేదయపాలెం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా వేదయపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణ ఆదేశాలతో టౌన్ డీఎస్పీ సింధు ప్రియా సూచనతో వేదయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సబ్ ఇన్స్పెక్టర్ జి.నవీన్ కుమార్ వారి సిబ్బంది దర్యాప్తులో భాగంగా తేదీ 17-08-2025 మధ్యాహ్నం నెల్లూరు రూరల్ మండలం ఎన్ హెచ్ 16 పడమర వైపు పాత మల్లారెడ్డి డాబా సమీపాన వడిదారుల శ్రీకాంత్ (28) వైయస్సార్ నగర్, షేక్ ఖలీల్ (27) మూలపేట,ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారిని విచారించగా వారు వేదయపాలెం స్టేషన్ పరిధిలో ఏపీ.03.బిఆర్.4494, బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ.03.ఏయు.7706, సంతపేట



పోలీస్ స్టేషన్ పరిధిలో ఏపీ.39.ఈడబ్ల్యు.9667 నెంబర్లు గల మూడు ద్విచక్రవాహనాలను దొంగలిచ్చినట్టు ఒప్పుకోగా వారి వద్ద నుండి మూడు బైకులు విలువ రూ.2.80లక్షలు స్వాధీనం చేసుకొని ఆ దొంగలను రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సీఐ కె.శ్రీనివాసరావు తెలియజేశారు. పై కేసులో ప్రతిభ కనబరిచిన వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ నవీన్ కుమార్, పిఎస్ఐ సాయి కళ్యాణ్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

# ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్న రాహుల్ గాంధీ

## బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మాత్రమే చేస్తున్నాయని ముఖ్యంగా చొరబాటుదారుల ఓటు బ్యాంకును కాపాడుకోవడమే వారి అసలు లక్ష్యం అని బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. 1952 నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓడిన ప్రతిసారి ఎన్నికల సంఘంపై, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై, ప్రజలపై ఆరోపణలు చేసి ఆధారాలు ఇవ్వకుండా వెనక్కి తగ్గడం వారి అలవాటు అని ఆయన పేర్కొన్నారు. రాయ్‌బరేలీ, వయనాడ్, డైమండ్ హార్బర్, కన్నౌజ్ తదితర నియోజకవర్గాల్లో లక్షల సంఖ్యలో అనుమానాస్పద ఓటర్లు, పునరావృత ఓటర్లు, నకిలీ చిరునామాలు, తప్పుడు నమోదు, తప్పు వయసు వివరాలు, పెద్ద ఎత్తున ఓటర్ల చేర్పులు వెలుగులోకి వచ్చినట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 'ఓటు దోపిడీ' ఆరోపణలు పూర్తిగా అసత్యమని, వారి ప్రయత్నం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలను కాపాడుకోవడమేనని చిలకా ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. డైమండ్ హార్బర్, రాయ్‌బరేలీ, వయనాడ్ ప్రాంతాల్లో పునరావృత నమోదు, తప్పుడు బంధువులు, కలిపిన కుటుంబాలు, నకిలీ చిరునామాలు వంటి అనేక అవకతవకలు బయటపడ్డాయని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సంఘం ప్రతి నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం చెప్పడం, వాస్తవాలను నిర్లక్ష్యం చేసి ప్రజలను మోసం చేయడం వారి పని శైలిగా మారిందని ఆయన ధ్వజమెత్తారు. నిజమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి ప్రవేశపెట్టిన 'సాక్ష్యాధార గుర్తింపు విధానం' (ఎస్ఐఆర్)ను కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించడం కేవలం చొరబాటుదారుల ఓటు బ్యాంకు కోసం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 'ఎన్నికల్లో ఓడిన ప్రతిసారి కొత్త ఆరోపణలు చేయడం, నిరాధారమైన నిందలు వేయడం, ఆధారాలు చూపకుండా వెనక్కి తగ్గడయిఇవి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ రాజకీయ శైలి యొక్క ప్రతిబింబం' అని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నోసార్లు తిరస్కరించడానికి ప్రధాన కారణం వారి ఓటు బ్యాంకు రాజకీయాలు, నకిలీ ఓట్లు, నిజమైన ఓటర్ల హక్కులను అపహరించడం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 'ఎస్ఐఆర్ విధానం ద్వారా నకిలీ ఓట్లను తొలగించి నిజమైన భారతీయ పౌరులకు ఓటు హక్కును ధృవీకరించడం బీజేపీ ప్రధాన లక్ష్యం. దీనిని వ్యతిరేకించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నిలబడటమే' అని చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల్లో ప్రజాదరణ కోల్పోతున్నప్పుడు తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, భారతీయ జనతా పార్టీ మాత్రం నిజమైన ఓటర్ల జాబితాలు, సాక్ష్యాధార గుర్తింపు విధానం, ఎన్నికల సంస్కరణల విషయంలో పూర్తిగా కట్టుబడి ఉన్నదని ఆయన పునరుద్ఘాటించారు.

# యోగ పోటీలలో రాణించిన ఓవెల్ విద్యార్థులు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** యోగ అసోసియేషన్ ఆఫ్ నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఆదివారం జరిగిన నెల్లూరు జిల్లాస్థాయి యోగా పోటీలలో పొదలకూరు రోడ్డు లోని ఎన్‌సీసీ కాలనీలోని ఓవెల్ విన్నలైట్ పాఠశాల విద్యార్థులు యోగ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. ఈ జిల్లాస్థాయి పోటీలలో 08 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల కేటగిరిలో ఓవెల్ విన్నలైట్ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థి కొమర నందన్ కృష్ణ జిల్లా స్థాయిలో నాలుగవ స్థానాన్ని 4వ తరగతి విద్యార్థిని ఎస్ కే నిస్సి కాల్వేరీ ఆరవ స్థానాన్ని, 25 నుండి 30 సంవత్సరాల కేటగిరిలో ఓవెల్ విన్నలైట్ పాఠశాల యోగా ఉపాధ్యాయురాలైన డి.సాయి లీల పావని జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.వేణు మాట్లాడుతూ.. యోగాను ఒక జీవనశైలిగా స్వీకరించడం ద్వారా, వ్యక్తులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ప్రోత్సహించబడతారు. ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని తెలియజేశారు. జిల్లాస్థాయిలో 2, 4, 6 స్థానాలను కైవసం చేసుకున్నా విద్యార్థులను వారి యోగ ఉపాధ్యాయురాలిని వీరి



విజయానికి కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథ లక్ష్మిని అభినందించారు. ప్రిన్సిపాల్ జగన్నాథ లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తునందుకు ఓవెల్ విద్యాసంస్థల సీఈఓ అర్ ప్రమీల, జీఎం మహదేవయ్యతోపాటు జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైభవంగా కళ్యాణ మహోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని రుక్మిణి సత్యభామ సమేత మురళీకృష్ణ మందిరం ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ పరమాత్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. నీలం మల్లికార్జున యాదవ్, ప్రవీణ దంపతులు కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ఉభయ కర్తలుగా ఉన్నారు. విశేష పుష్పాలంకరణతో శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య కళ్యాణం జరిగింది. నీలం దంపతులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల భక్తులు కూడా హాజరయ్యారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది. అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్‌కు రాఖీకట్టిన కైవల్యారెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యా, ఐటీశాఖల మంత్రి నారాలోకేష్‌కు ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి కుమార్తె, తెలుగు దేశం నాయకురాలు లీలా కైవల్యారెడ్డి రాఖీ కట్టారు. అన్నాచెల్లెళ్ళ బంధాన్ని ప్రతిబింబించే రాఖీని ఆమె లోకేష్‌కు కట్టి ఆయనకు ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. కుటుంబసాంప్రదాయాలు, భారతీయ సంస్కృతి గొప్పతనానికి రాఖీ పండుగ నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. కైవల్యారెడ్డి చూపిన ఆత్మీయఅభిమానానికి లోకేష్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపి సోదరీసోదరుల మధ్య ఉండే బంధం ఎల్లపుడూ పరస్పర సహకారం, మద్ధతు, స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు.

# ఆత్మకూరు ఎంవీఐకి ఉత్తమ అవార్డు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు శుక్రవారం భారత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రవాణాకమీషనర్ చందర్‌లచేతులమీదుగా రాములు ఉత్తమ ఎంవిఐ అవార్డు అందుకున్నారు. ఆయన తమ డివిజన్‌పరిధిలో ప్రమాదాల నియంత్రణకు, వాహనాలను కండిషన్‌లో ఉంచేందుకు, అక్రమ రవాణా నిరోధానికి అత్యంత సమర్ధవంతంగా విధులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించారు. పాలనాసామర్థ్యం కలిగి వ్యవహరిస్తుండడంతో జిల్లా యంత్రాంగం ఆయనను గుర్తించి ఉత్తమ ఎంవిఐగా జిల్లాస్థాయిలో ఎంపికచేశారు. ప్రజలతో మమేకంగా ఉంటూ తమ పరిధిలోని వాహనాల డ్రైవర్లను నిరంతరం అన్నిఅంశాల్లో అప్రమత్తం చేస్తూ అత్యంత అంకితభావం, చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తుంటారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను సమర్ధవంతంగా, క్రమంతప్పకుండా నిర్వహిస్తూ ఇటు ప్రజలు, అటు జిల్లా అధికారయంత్రాంగం ఆయన సేవలపట్ల అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. వివాదరహితుడుగా ఆయన పేరుగాంచారు. రాములుకు ఉత్తమ అవార్డు లభించడంపట్ల స్థానిక అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు,వాహనాల యజమానులు, విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

# బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా చూడండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని కమిషనర్ వైఓ నందన్ తెలిపారు. నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులను నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రధాన అండర్ బ్రిడ్జి ప్రాంతాలలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు చేరి ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా క్రమంతప్పకుండా శుభ్రం చేయాలని, అన్ని డివిజనుల్లో ఇండ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా గృహాల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి మురుగు నీరు చేరకుండా వారి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సూచనలు ఇవ్వాలని సూచించారు. వర్షపు నీరు ప్రవహించేందుకు వీలుగా అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత, మురుగు తొలగింపు పనులను ప్రతిరోజూ చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

# విక్రమసింహపురి గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం స్థానిక శివాజీ సెంటర్ నందు సమితి గౌరవ అధ్యక్షులు పి.సత్య నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు పి.సురేందర్‌రెడ్డి, అధ్యక్షుడు కొండపల్లి శ్రీకాంత్, కార్య నిర్వాహక అధ్యక్షులు వేలూరు మహేష్‌లు ఆదివారం తొలి పూజలు అందుకునే గణనాధునికి పూజలను నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గణేష్ ఘాట్ అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నెల్లూరు నగరంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక వేదికగా గణేష్ ఘాట్ నిలుస్తుందన్నారు. అధ్యక్షులు కొండపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించేందుకు ఆయా ప్రాంత వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులతో నిత్యం సంప్రదించేందుకు శివాజీ సెంటర్ నందు విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభించామన్నారు. ఈ సంవత్సరం కూడా సింగల్ విండో పద్ధతిన అన్ని అనుమతులు వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులకు అందిస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి మండ్ల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. గతంలో భాగ్యనగర్ గణేష్ మండలి రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. ఇప్పుడు ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ కోసం ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు అధ్యక్షతన ఏర్పాటు అయింది అన్నారు. నెల్లూరు నుంచి భయ్యావాసు ఉపాధ్యక్షులుగా ఉన్నారన్నారు. ఈ రాష్ట్ర సమితి అమరావతిలో అధికారులను మంత్రులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఉచిత విద్యుత్, అన్ని అనుమతులు పొందేందుకు వినతి పత్రం అందించడానికి సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్రంలోని అన్ని గణేష్ ఉత్సవ మండళ్ళు ఏకతాటిపై నిలిచాయన్నారు. కార్యనిర్వహక అధ్యక్షులు వేలూరు మహేష్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఐదు రోజుల వినాయక చవితి ఉత్సవాలు జరుగుతాయని ఆగస్టు 27వ తేదీ నుంచి 31వ తేదీ ఆదివారం వరకు ఆయా ప్రాంతాలలో ఘనంగా నిర్వహించి 31వ తేదీ ఆదివారం సాయంత్రం మూడు గంటల నుండి అన్ని ప్రాంతాల నుండి తాత్కాలిక గణనాధుల శోభాయాత్రను నిర్వహించుకుని నిమజ్జనం కోసం నెల్లూరు చెరువు గణేష్ ఘాట్, రంగనాయకులపేట పెన్నా ఘాట్‌ల వద్ద నిమజ్జనోత్సవం జరిపేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి.భాస్కర్ రెడ్డి కార్య నిర్వాహక ప్రధాన కార్యదర్శి, వి.హర్షవర్ధన్, ఫణి రాజ్, బి.మల్లికార్జున కార్యాలయ ఇన్‌చార్జ్ ఏవిఆర్ మోహన్ రావు, శివకుమార్ ఆచారి జీవీటి ప్రభాకర్, నారా శ్రీనివాసులు నాయుడు, ప్రసాద, కెవి సుబ్రహ్మణ్యం, బిఎస్ రంగరాజన్, శ్రీనివాసులు, పలువురు ప్రముఖులు, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# తోట వెంకటేశ్వర్లను సన్మానించిన సినీ నిర్మాత



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు టీవీఎస్ ట్రస్ట్ చైర్మన్, యుటిఎఫ్ సీనియర్ నాయకులుగా, కావలి రెడ్‌క్రాస్ లైఫ్ మెంబెర్‌గా అనేక స్వచ్ఛంద సేవా సంస్థలలో కావలి పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గుర్తించిన ధర్మచక్రం సినిమా ఆడియో పరిచయ, చంద్రన్న సేవారత్న పురస్కార ఉత్సవం సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్ లో పసుపులేటి వెంకటరమణ తోట వెంకటేశ్వర్లు శాలువతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. అనంతరం తోటా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎన్ని సమస్యలు ఉన్నా వాటిలో సేవకునిగా ప్రజలకు సేవ చేయడమే నా యొక్క ముఖ్య కర్తవ్యమని, ఈ కర్తం ఎల్లవేళలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు ప్రత్యేకంగా నన్ను ఆహ్వానించి ఘనంగా సన్మానించిన ధర్మచక్ర సినిమా యూనిట్ సబ్యులకు ముఖ్యంగా నిర్మాత అయిన పసుపులేటి వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దూదేకుల గడప గడప కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గడప గడప దూదేకుల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం, ఉలవపాడు నందు ఉన్న దూదేకుల కులస్తుల ఇంటికి వెళ్లి, వారి సమస్యలు, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు కుల సర్టిఫికెట్‌లను పొందుటకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించుటకు గడప గడపకు కార్యక్రమం సందర్భంగా వారికి దూదేకుల సంఘం తరపున కుల సర్టిఫికెట్‌ను అందచేస్తామని ఆ సర్టిఫికెట్ ఆధారంగా అధికారులు కుల సర్టిఫికెట్‌ల సమస్యను పరిష్కరిస్తామని తెలియ చెయ్యడం జరిగింది. కుల సర్టిఫికెట్ లేని వారు తప్పని సరిగా కుల సర్టిఫికెట్ పొందాలని తద్వారా మన దూదేకుల జనాభా ఎంత ఉందో తెలుస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నూరుభాషా నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని తుఫాన్ నగల్లో సంయుక్త సేవ సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణ పిల్లలకు నెలప నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, బియ్యం, వారికి నెల నెల జమ చేస్తున్న వెయ్యి రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమస్యల సభలో సురేంద్ర సమస్త సీనియర్ సభ్యులు ఎంవీఎన్ ప్రసాద్ రావు షేక్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమస్య సీనియర్ సభ్యులు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా ఏ ఆధారం లేని కుటుంబాలలోని పిల్లల్ని సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొని పిల్లల్ని వారి సంరక్షకుల వద్దనే ఉంచి ప్రతినెల వారి జీవన బ్రతుకై నిత్యావస వస్తువులు అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంరక్షణలో ఉన్న పిల్లలకు ఎప్పుడు అనారోగ్యం వచ్చిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ పి. శివప్రసాదులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నక్కల కాలువ వంతెన అధ్వానంగా ఉంది

● జనసేన పార్టీ నాయకులు ఆరోపణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పొట్టెంపాడు గ్రామ ప్రాంతంలో నక్కల కాలువ వద్ద వంతెన అధ్వానంగా ఉందని శిథిలావస్థకు చేరుకొని ఉందని జనసేన పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జనసైనికులు కలిసి ఆ వంతెన మార్గాన్ని ఆ పార్టీ నాయకులు సురేష్ పరిశీలించారు. ఈ గ్రామం నుంచి బ్రహ్మదేవి మీదుగా నెల్లూరుకు చేరుకోవాలంటే ప్రజలకు ఇబ్బందులు ఉన్నాయని జనసేన పార్టీ నాయకులు అన్నారు. నూతనంగా వంతెన నిర్మాణం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం సిద్దన పాలెం గ్రామంలో శనివారం రాత్రి కృష్ణాష్టమి సందర్భంగా గ్రామ యువత కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గరుడ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బోగోలు తెలుగు యువత అధ్యక్షుడు అన్నంగి ఆదిశేషయ్య మాట్లాడుతూ.. కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నంగి నరేష్, అన్నంగి సురేంద్ర, శివయ్య, ఈ శ్రీనాథ్, పి.ప్రవీణ్, తరుణ్, కే.నాగయ్య, పాల శివయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని వింజమూరు బట్టువారిపాలెం రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ ఆధ్వర్యంలో అర్చకులు సారథ్యంలో ఆలయ ధర్మకర్త జి.శ్రీ హరిరెడ్డి కుటుంబ సభ్యులతో ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఉదయాన్నే స్వామివారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిష్ట కార్యము సందర్భంగా హెూమాలు జరిపించారు. తదుపరి ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.. అసలు ధ్వజస్తంభం ఏర్పాటు ఎలా జరిగిందని వివరించారు. కురుక్షేత్ర యుద్ధానంతరం పాండవ శ్రేష్టుడైన ధర్మరాజు రాజ్యపాలన సాగిస్తున్నాడు. ప్రజలను కన్నబిడ్డల వలె చూస్తూ తన పరిపాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు. ఒకరోజు శ్రీకృష్ణుడు ధర్మరాజు వద్దకు వచ్చి అశ్వమేధ యాగం చేయమని సూచించాడని తెలిపారు. కృష్ణుని మాట అనుసరించి అశ్వమేధ యాగం చేయడానికి నిశ్చయించి అశ్వాన్ని సిద్ధం చేసి నకుల సహదేవులను వెంట పంపుతూ తన సైన్యాన్ని కూడా పంపాడు మణిపుర రాజ్యానికి చేరుకుంది మణిపుర రాజైన తామ్రధ్వజుడు కూడా అశ్వమేధ యాగాన్ని చేస్తూ తన గుర్రాన్ని వదులుతాడు ఆయన కుమారుడు మయూర ధ్వజుడు ఎదురేగే నకుల సహదేవులను ఓడిస్తాడు విషయం తెలుసుకున్న కృష్ణార్జునలు అక్కడికి వెళ్ళగా వారిని కూడా ఓడించాడు శ్రీకృష్ణుడు ఓడినట్లుగా నటిస్తూ ఉంటాడు బభ్రువాహనుని రథం దగ్గర ఉంచి మయూర ధ్వజను వద్దకు వెళతారు తమ బిడ్డను అఘోర తీసుకువెళ్లారని తన శరీరం రెండు భాగాలు చేసి ఇచ్చినట్లయితే వదిలిపెట్టలని అది కూడా భార్య బిడ్డలు కలిసి శరీరాన్ని వేరు చేయాలని తెలిపారు. మయూరధ్వజని ఎడమ కంటి నుండి వస్తుండగా బాధపడుతూ ఇచ్చేదాన్ని నాకు అవసరం లేదని శ్రీకృష్ణుడు అన్నాడు. ఇది బాధతో వచ్చే కన్నీరు కాదని నా శరీరంలో సగభాగం మాత్రమే ఉపయోగపడుతుంది. మిగిలిన భాగం వృథాగా పోతుంది అనే బాధతో వస్తుందన్నారు. అది చూసింది శ్రీకృష్ణుడు సంతోషపడి తన విశ్వరూపాన్ని చూపి నీకు ఏ వరం కావాలో కోరుకో అంటున్నారు దీనికి మయూర ధ్వజుడు పరమాత్మ నా శరీరం నశించిన నా ఆత్మ పరోపకారం ఉపయోగపడేలా నిత్యం దైవ సన్నిధిలో ఉండేలా వరాన్ని ప్రసాదించమని కోరాడు తథాస్తు అని ఆశీర్వదించాడు కృష్ణుడు నాటి నుండి ప్రతి దేవాలయంలో ముందుగా మయూర ధ్వజని పేరుతో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు ముందుగా ధ్వజస్తంభాన్ని దర్శించుకుని ముమ్మారు ప్రదక్షిణ తర్వాతే మూలవిరాట్ దర్శనం జరుగుతుందన్నారు.

ధ్వజస్తంభం దేవాలయాన్ని పిడుగులు పాడు నుండి రక్షించేదిగా ఉంటుంది ఇది దేవాలయపు వెన్నుముకగా వర్ణించారు. దేవాలయం నడుమ భాగంలో స్తంభం అడుగుభాగం ఉంటుంది. ఈ ధ్వజస్తంభం గర్భగుడిలో దాకా అడ్డంగా వెన్నుపోములే పడుకోబెట్టినట్లుగా భావించబడుతుంది. దాని తలపై ధ్వజస్తంభ వాహక దేవత ప్రతిష్టించబడి ఉంటుందని తెలిపారు. ధ్వజస్తంభం పైన సింహం బొమ్మ ఉంటుంది. కొండల నీ శక్తిని ముద్రించిన పతాకం ఏర్పరచబడి ఉంటుంది. కుండలిని శక్తి కలిగి ఉన్న జెండాను పైకి ఎత్తడం అంటే ప్రాణాయామం ద్వారా భక్తుని కుండలిని శక్తిని జాగ్రత్తపరచి సహస్రారానికి తీసుకుని పోవడం అని అర్థాన్నిస్తుందన్నారు. ప్రకృతి నుంచి వచ్చే శక్తిని భగవంతునికి అందించేందుకు సహకారిగా ఉంటుందని వారు తెలిపారు. కాబట్టి ఈ దేవాలయం ధ్వజస్తంభం కలిగి ఉందిగా ఉన్న ఇన్ని ఆలయంగా లెక్కలోకి వస్తుందన్నారు. ధ్వజస్తంభం లేని దానిని గుడిగా మాత్రమే లెక్కిస్తారన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహకులైన అంకెనపల్లి ఓబుల్ రెడ్డి, పెసల మాల్యాద్రి రెడ్డి, లెక్కల శ్రీనివాస్ రెడ్డి, పరిసర గ్రామాల భక్తులు తదితరులు ఉన్నారు.

# అసాధ్యాన్ని.. సుసాధ్యం చేసిన డాక్టర్ మాలినీ దేవి

## సాధారణ కాన్పులో కవలలు తల్లి, బిడ్డలు క్షేమం



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం పరిస్థితుల్లో వైద్యశాలలు ఒక రోగి వైద్యశాలకు వచ్చినప్పుడు ఆ రోగిని ఆరోగ్య పరిస్థితులు మాత్రం పట్టించుకోకపోగా ఉన్నంత వరకు వారి దగ్గర ఏవేవో టెస్టులో రాసి ధనాన్ని దోచుకోవడం తప్ప వ్యాధి నయం కాక చివర్లో ఏదో ఒక సాకుతో మద్రాసు లేక హైదరాబాదు పెద్ద పెద్ద కార్పొరేటర్ సిటీలో వైద్యం చేయించుకోమని డాక్టర్లు చేతులెత్తి ఎత్తేస్తుంటారు. ఎంతోమంది ఈ విధంగా చనిపోవడం కూడా మనం చూస్తూనే ఉన్నాం.. కానీ కావలి పట్టణములు క్రిస్టియన్ పేట మూడో లైన్‌లో డాక్టర్ మాలినీ దేవి మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో అరుదైన సంఘటనను చోటు చేసుకుంది. సిరిపురం పంచాయతీ నారాయణపురం గ్రామంలో నరేంద్ర భార్య గర్భవతిగా ఉండి మనీ దేవి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు వచ్చి వైద్యం చేసుకుని చేయించుకుంటూ ఉంది. అయితే 34 వారంలో కుంభ భువనేశ్వరి, వేదన పడుతూ బాగా కష్ట పరిస్థితులు వైద్యశాలకు తీసుకురావడం వెంటనే అప్రమత్తమైన డాక్టర్లు మాలినీ దేవి, సిబ్బంది ఎమర్జెన్సీ వార్డులోకి తీసుకెళ్లిన 30నిమిషాల్లోనే ఆ తల్లికి సాధారణ కాన్పు చేసి ఇద్దరు కమల పిల్లలను తల్లిని క్షేమంగా ఆరోగ్యంగా ఉంచడం విశేషం.అయితే కావలి పట్టణంలో కూడా ఇలాంటి డాక్టర్లు నిజాయితీతో పని చేస్తున్నారా.. అని విషయం తెలిసిన ప్రజలు ఒక్కసారిగా తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఆ డాక్టర్లకు మీకు మేము ఎంతో రుణపడి ఉన్నాము, అని చెప్పి వారి ఆనందాలకు అవధులు లేకుండా లేకుండా పోయాయి. తల్లిదండ్రులు ఆ డాక్టర్లకు నమస్కారముతో ప్రేమపూర్వకంగా వారికి కృతజ్ఞతలు తెలపడం, ఈ విషయం కావలి పట్టణంలో సంచలనంగా మారడం ఈ విషయాన్ని అక్కడక్కడ చర్చించుకోవడం సంచలనంగా మారింది. డాక్టర్లు దేవుని తర్వాత దేవుడు అంటారు మరి ఇందుకో నేమో.. మాలిని దేవి మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను కావలి లో ప్రజలు అందరూ మెచ్చుకోవడం, ఈ విషయం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో కూడా జోరుగా చర్చలు సాగుతున్నాడు విశేషం. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ మసన్ సిబ్బంది ఎంతో సహకరించడం జరిగింది.

## ఉత్తమ వైద్యాధికారిగా మురళీధర్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ వైద్యాధికారిగా వింజమూరు మండలం చాకలి కొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అవార్డు అందుకున్నారు. నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుజాత చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు ఆయన వైద్యాధికారిగా ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బీవీనగర్ ఎన్జీవో కాలనీలో ఉన్న కృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా ఆదివారం కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు తరలివచ్చారు. ఆలయ చైర్మన్ అన్నంగి రమణయ్య మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా బీవీనగర్‌లోని శ్రీ కృష్ణ మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాత్రి స్వామివారి రథోత్సవం నిర్వహించారు. సుమారు 4వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, జి.పెద రోశయ్య, జి.చిన్న రోశయ్య, దేవరాల వెంకయ్య, డబ్బుగుంట రమణయ్య, పాముల రమణయ్య, జి.పుల్లయ్య, సింగా వెంకటేశ్వర్లు, మాదాల మల్లికార్జున్, జి.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళికానుక అందజేసిన మన్నేటి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కలవారిపాలెంలో జిల్లెల్ల మాల్యాద్రి మంజుల కుమార్తె వివాహానికి 10వేల రూపాయలు రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పెళ్ళికానుక అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. లెక్కలవారి పాలెం గ్రామ నివాసి జిల్లెల్ల మాల్యాద్రి పక్షవాతానికిగురై కూతురి వివాహానికి ఇబ్బందులు పడుతుండగా స్థానికలు ఆ విషయాన్నిమన్నేటి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అయన తక్షణమే స్పందించి స్థానిక యువకులు కమతం శ్రీనివాసులు, జిల్లెల కొండలరావు, జిల్లెల్ల రాజ, భువనేశ్వరం విజయ్, శ్రీను, భువనేశ్వరం రవి 10వేలు వాళ్ళ ఇంటి వద్ద పెళ్లి కుమార్తెకి అందజేశారు. స్థానికలు వెంకట్ రెడ్డి సేవలకి హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలుచేస్తున్న తమ కూటమిప్రభుత్వం : పులిమి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకిచ్చిన హామీలను అమలుచేస్తున్న ప్రభుత్వం తమ కూటమిప్రభుత్వమని ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర తెలుగమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి పేర్కొన్నారు. ఈనెల15వతేదీన మహిళలకు ఉచితబస్‌ప్రయాణసౌకర్యంను ప్రభుత్వం కల్పించగా రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించగా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో పులిమి కూడా పాల్గొన్నారు. 3రోజుల పాటు ఆమె బస్సుల్లో మహిళల ప్రయాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా శైలజారెడ్డి ప్రసంగిస్తూ సీఎం చంద్రబాబు, కూటమినేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్‌హామీలను సూపర్‌గా అమలుచేశారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు పెన్షన్ పెంచి ఇళ్ళ వద్దనే అందించేలా అమలుచేస్తున్నారని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను అందించారని, మెగా డిఎస్‌సి అమలుచేశారని, చదువుకునే బిడ్డల తల్లులఖాతాల్లో తల్లికివందనం నగదు జమచేశారని, రైతులకు అన్నదాతసుఖీభవ నిధులు విడుదలచేశారని, అన్నా క్యాంటిన్‌లు ప్రారంభించారని,తాజాగా మహిళలకు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించారని, ఆమె పేర్కొన్నారు. ఇచ్చిన మాటలను నిలుపుకునే నైజం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని, గత పాలకుల తప్పిదాలవలన రాష్ట్రం ఆర్థికసంక్షోభంలో ఉన్ని అటు అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన సంక్షేమపథకాలను అమలుచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలకు గ్యాస్‌సిలిండర్లు, తల్లికివందనం, ఉచితబస్ ప్రయాణం కల్పించారని ,వారంతా ఎంతో ఆనందంగా ఉన్నారని, అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వారిలో సంతోషం వెల్లివిరుస్తుందని శైలజారెడ్డి వివరించారు. అటు అభివృద్ధిపరంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రోడ్లు తదితర అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన హామీలను అమలుచేస్తున్న ఘనత తమ కూటమిప్రభుత్వానిదేనని ఆమెవెల్లడించారు. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో గుర్తింపుకార్డులు చూపి మహిళలు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసే అవకాశం తమ ప్రభుత్వం కల్పించిదని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికవెసులుబాటు పొందాలని ఆమె కోరారు. తమ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడేదని, సూపర్‌సిక్స్ పథకాలను సూపర్‌గా అమలుచేస్తుందని, ప్రధానంగా మహిళలకు గ్యాస్‌సిటిండర్, తల్లికివందనం, ఉచితబస్‌ప్రయాణం పథకాలను అమలుచేసిందని, దాంతో మహిళలకే కాకుండా పురుషులకు కూడా ఆర్థికవెసులుబాటు లబిస్తుందని శైలజారెడ్డి పేర్కొన్నారు.



# కాట్వా ఐక్యతారాగం నిరంతరం కొనసాగాలి : కమతం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏపికాట్వాలో నాయకులు, కార్యకర్తలు అందరం సమైక్యతారాగాన్ని చిరకాలం నిరంతరాయంగా కొనసాగిద్దామని కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం గంగులవారిపల్లిలో ఓ వివాహ కార్యక్రమానికి ఆయన హాజరైన సందర్భంగా కాట్వా నాయకులు, కార్యకర్తలతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. రెండంకెల సంఖ్యతో ప్రారంభమైన కాట్వా నేడు జిల్లా వ్యాప్తంగా వందలాదిమందితో దినదినప్రవర్ధమానమవుతుందన్నారు. అందరం సమైక్యంగా కాట్వాను మరింతగా బలోపేతం చేద్దామని, అందుకు అందరూ తమవంతుగా కృషి చేయాలని ఆయన కోరారు. కాట్వాలో ఎంతో సమైఖ్యత, సహోదరత్వం ఉందని, సేవానిరతి, కార్యసాధన తదితర సంకల్పాలు, ఆశయాలు, లక్ష్యాలుగా ఉన్నాయని, దాంతోనే యూనియన్ బలోపేతమవుతుందన్నారు. ఇదే సమైక్యతను ఇలాగే చిరకాలంగా కొనసాగిద్దామని, కోర్కెల సాధనకు, సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు అవసరమైన పోరాటాలను సమిష్టిగా నిర్వహిద్దామని, సేవానిరతిని కొనసాగిద్దామని, పేద విద్యార్థులను ఇప్పటిలాగే అదుకుందామని సుబ్బారావు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి మనవంతుగా కృషి చేద్దామని, మన సమస్యలపరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో కృషిచేద్దామని కమతం పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఏదేని సమస్యలు ఎదురైతే వెంటనే స్పందిస్తామని, తనతో పాటు జిల్లా, నియోజకవర్గ నాయకులు అందుబాటులో ఉంటారని, అర్ధరాత్రైనా స్పందిస్తామని కమతం సుబ్బారావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏపికాట్వా జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడు శిగ కొండయ్య, ప్రధానకార్యదర్శి గాండ్ల బాలవెంగయ్య, నాయకులు ఎగిటేల లక్ష్మయ్య, మారుజోళ్ళ లక్ష్మయ్య, అప్పన వెంకటేశ్వర్లు, సీతారామపురం ఉపమండలాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, ఆత్మకూరు నియోజకవర్గ కాట్వా కోశాధికారి ఊచా చలపతిరావు, తంబా అంకయ్య, కావలి నాయకులు అనుమాలశెట్టి రమణయ్య, పేరిశెట్టి మాధవరావు, మహిళా నాయకులు పాపిశెట్టి మణి, పి.మౌనిక, పి.రమాదేవి, వింజమూరు పిఏసిఎస్ సియివో పసుపులేటి వెంకటేశ్వర్లు, జిల్లా ఏపియుడబ్ల్యుజె ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, ఆత్మకూరు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పాపిశెట్టి రాధ, గంగులవారిచెరువుపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు పాపిశెట్టి సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా విద్యార్థులకు 2లక్షలవంతున 'సీడ్స్' ఆర్థికసాయం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రవేటుస్కూల్ ఉపాధ్యాయుడు ఒంటేరు మల్లికార్జున కుమారుడు సాయిధనుష్ టెన్త్‌లో అత్యధికంగా మార్కులు సాధించి ప్రతిభ చూపగా ఆ విద్యార్థి అభ్యాసం కోసం సీడ్స్ స్వచ్ఛందసంస్థ వ్యవస్థాపకుడు రామిరెడ్డి చంద్రమౌళీశ్వరరెడ్డి 2లక్షల రూపాయల ఆర్థికసాయమందించారు. పలువురు టెన్త్‌లో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులను గుర్తించి వారికి రెండేసి లక్షల రూపాయల ఆర్థికసాయం అందించే పత్రాలను ఆదివారం అందజేశారు. అందులోబాగంగా ఆత్మకూరుకు చెందిన ఒంటేరు సాయిధనుష్‌కు కూడా ఈ సాయాన్ని అందజేశారు. ఇంటర్ రెండేళ్ళు, అనంతరం నాలుగేళ్ళ కోర్సులు చదువుకునేందుకు ఆయన 2లక్షల రూపాయల ఆర్థికసాయమందిచేలా నిర్ణయించి ఈమేరకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా చంద్రమౌళీశ్వరరెడ్డి దంపతులను ఒంటేరు మల్లికార్జున ఘనంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంగయ్య, రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ప్రయాణీకులలకు సరిపడా బస్సులు సమకూర్చాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో పెరుగుతున్న ప్రయాణీకులకు సరిపడా ఆర్టీసీ బస్సులను పెంచాలని ఈప్రాంత ప్రజలు కోరుతున్నారు. సాధారణంగా అనేకమంది వేళాపాళా లేకుండా గ్రామీణ ప్రాంతాలకు సక్రమంగా బస్సులు లేక ఆటోలను ఆశ్రయిస్తుంటారు. కొన్ని మార్గాల్లో బస్సులు నడపనందున అనివార్యమై ఆటోలనే ఆశ్రయిస్తుంటారు. అయితే ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించడం, అందులోభాగంగా స్త్రీశక్తి పథకాన్ని ఆగస్టు15న స్వాతంత్ర్యదినోత్సవంనాడు ప్రారంభించడం తెల్సిందే. దాంతో ప్రయాణీకుల సంఖ్య కూడా బాగా పెరగనుందని అంచనాగా ఉంది. ఉచితప్రయాణం అనగానే మహిళలు ఆర్టీసీ బస్సులను ఎక్కాలని నిర్ణయించుకుంటారు. వారితోపాటు పురుషులు కూడా ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్ళాల్సి ఉంటుంది. అందువలన ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకుతగ్గట్లుగా బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం అనివార్యం. అదీగాక కొన్ని గ్రామీణ ప్రాంతాలకు బస్‌సౌకర్యం లేదు. ఆయా మార్గాల్లో మహిళలు ఉచితప్రయాణ అవకాశం కోల్పోవాల్సి ఉంటుంది. బంట్లపల్లి,వెన్నవాడ, ఆరవేడు, ఏ.జంగాలపల్లి తదితర గ్రామాలకు బస్‌సౌకర్యం లేదు. ఆత్మకూరునుండి నేరుగా ఉదయగిరి, మర్రిపాడు ప్రాంతాలకు బస్‌సౌకర్యం లేదు. ఆత్మకూరు మండలంలోని కేవలం 10కిలోమీటర్లలో నెల్లూరు–ముంబాయి జాతీయరహదారిపై బి.చిరువెళ్ళ, కరటంపాడు గ్రామాలకు, మరో 3కిలోమీటర్లలో అదే మార్గంలోని మర్రిపాడు మండలం డి.సి.పల్లికి నేరుగా బస్‌సౌకర్యం లేదు. ప్రయాణీకులు 20రూపాయల అదనపువ్యయం భరించి ఆట్లో నెల్లూరుపాళెంకు వెళ్ళి అక్కడ ఆర్టీసీ బస్సులు ఎక్కి ఆయా గ్రామాలకు వెళ్ళాల్సి ఉంటుంది. ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడుకు, ఆమండలంలోని గ్రామాలకు ఆత్మకూరునుండి బస్సులు లేనందున ఆటోలకు 20రూపాయలు వెచ్చించి అక్కడ ఆర్టీసీ బస్సుల్లో ఎక్కి చార్జీలు చెల్లించి ప్రయాణించాల్సి ఉంది. ప్రస్థుతం మహిళలకు ఉచిత బస్‌ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించినా స్తానిక ఆర్టీసీ అధికారులు అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనందున ఉచిత సౌకర్యం కోల్పోయే పరిస్థితి ఏర్పాడి ఉంది. దాంతోపాటు పెరగనున్న ప్రయాణీకులను కూడా దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను పెంచాల్సి ఉంది. ఎలాగో అనంతపురం, కర్నూలు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పుట్టపర్తి, ప్రొద్దుటూరు, కడప, బద్వేలు, బనగానపల్లి, వాకాడు, ఉదయగిరి తదితర డిపోల బస్సులు బైపాస్ అంటూ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండానే నెల్లూరుపాళెం నుండి నేరుగా రాకపోకలు సాగిస్తుంటాయి. కనీసం అన్నిమార్గాల్లో ఆత్మకూరు డిపోనుండైనా అవసరమైన మేరకు బస్సులు నడపాలని సర్వత్రా కోరుతున్నారు. మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన ఉచితప్రయాణసౌకర్యాన్ని వారికి అందకుండా చేయరాదని, అన్నిమార్గాల్లో , గ్రామీణ ప్రాంతాలకు బస్సులను ఏర్పాటు చేయాలని సర్వత్రా కోరుతున్నారు.



## ఎంజీఎం హాస్పిటల్స్‌లో ఆర్ఎంపి డాక్టర్లు సమావేశం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పటల్‌లో ప్రతీ సంవత్సరం నిర్వహించే ఆర్ఎంపి డాక్టర్స్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఈ ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 150 మంది హాజరైనారు. శ్రీకాళహస్తి, తొట్టంబెడు, కేవిబి.పురం, నాయుడుపేట, వరదయ్యపాలెం, సూళ్లూరుపేట, ఏర్పేడు, బిఎన్.కండ్రిగ మండలాల నుండి పాల్గొన్నారు. ఆర్ఎంపిలు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఆవరణలో జరిగే ఈ ఆత్మీయ సమ్మేళనం ఎన్నో విషయాలు తెలియ చేస్తుందని, ప్రతీ ఒక్కరు ఒకరికొకరు స్నేహ భావంతో మెలుగుతూ పేదలకు ఎలా వైద్య సేవలు చేయాలి అనే ఎన్నో విషయాలు గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్స్ ఆతిద్యమిచ్చి దగ్గరుండి అన్ని వసతులు కల్పించారని ప్రత్యేకంగా హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ స్కూల్ గేమ్స్‌కు దివ్యనంద ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్లో నిర్వహించే జాతీయస్థాయి సీబీఎస్ఈ స్కూల్ గేమ్స్ పోటీలకు భారతీయ విద్యా భవన్ శ్రీవెంకటేశ్వర విద్యాలయ విద్యార్థి వి.దివ్యానంద ఎంపికయ్యారు. సామర్లకోట లక్ష్య స్కూల్ వేదికగా ఈనెల 14 నుంచి 16 వరకు సిబిఎస్ఈ స్కూల్ సౌత్ జోన్ 1 నిర్వహించారు. తిరుపతి శ్రీవెంకటేశ్వర విద్యాలయ స్కూల్ విద్యార్థి వి.దివ్యానంద పాల్గొని అండర్ 14 రితిమిక్ యోగాసనా చాంపియన్షిప్లో వెండి పతకం సాధించారు. జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలని వారి తల్లిదండ్రులు ఆకాంక్షించారు.




## క్రీడలు మానసిక జడత్వాన్ని పెంపొందిస్తాయి

### చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా సీనియర్ మహిళా భాగంలో ఎంపికైనటువంటి క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఈ క్రీడాకారులుకు కోచింగ్ జరుగుతున్నది. ఈ క్యాంపులో కోచింగ్ తీసుకుంటున్నా క్రీడాకారులను చిత్తూరు జిల్లా బాల్ బ్యాట్మింటన్ చైర్మన్ జగన్నాథ నాయుడు క్యాంపుకు విచ్చేశారు. క్రీడాకారులకు, క్రీడలను ఉపయోగాలు, క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయని ఉద్యోగరీత్యా అవకాశాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఈ కోచింగ్ క్యాంపులో ఉన్నటువంటి క్రీడాకారుణిలు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చూపించి జాతీయ స్థాయికి వెళ్లాలని సూచించారు కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటస్వామి వ్యాయామ ఉపాధ్యాయులు క్రాంతికుమార్ పాల్గొన్నారు.



## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని తిరుపతి జిల్లా భవననిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు కత్తి రవి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఏఐటి యుసి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములును వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే చాలా ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే వారికి అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు భవన నిర్మాణ కార్మికుల కన్వీంగ్ కమిటీ (ఏఐటియుసి) ఎన్నుకున్నారు. కన్వీనర్ గా మీరా బాబు, సభ్యులుగా రాజా, చెంచు రామయ్య బాల, మస్తాన్ వలి,లను ఎన్నుకున్నారు. అనంతరం లేబర్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్‌లను భవన నిర్మాణ కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




## గూడూరును జిల్లాగా ప్రకటించాలి :జిల్లా సాధన సమితి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గూడూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని గూడూరు పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి గూడూరును జిల్లా కేంద్రంగా చేయవలసిందిగా వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేసే ప్రక్రియ జరిగితే గూడూరును తప్పనిసరిగా జిల్లా చేయించేందుకు కృషి చేస్తానని మంత్రుల కమిటీ వద్దకు గూడూరు ప్రజల కోరికను, ఆకాంక్షను అందరి అభిప్రాయాలను మంత్రుల కమిటీ వద్దకు తీసుకుపోతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరు పర్యటనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ హామీ ఇచ్చిన మేరకు గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలి. అలా లేనిపక్షంలో గూడూరులో ఇచ్చిన హామీ మేరకు గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతానని చెప్పారు. గూడూరు ను తిరుపతి జిల్లాలో కలిపినందువల్ల సాధారణ ప్రజలు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, అన్ని రంగాల వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తిరుపతికి వెళ్లాలంటే 140 కిలోమీటర్ల పైగా ప్రయాణించాల్సి వస్తుందని గూడూరును గనుక జిల్లా చేసినట్లయితే చిల్లకూరు మండలంలో అనేక పరిశ్రమలు ఉన్నాయని నాయుడు పేటలో మేనకూరు సెజ్, ప్రధానంగా తిరుపతి, చెన్నైకి వెళ్లాలంటే రైల్వే జోన్, పెద్ద రెవిన్యూ డివిజన్, ఉన్నందున ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు జిల్లా సాధన సమితి కన్వీనర్ వేగూరు రాజేంద్రప్రసాద్, సుమన్ రెడ్డి, అశోక్, గోపి, పురుషోత్తం, పసల వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, దినేష్, ఇబ్రహీం, సంతన్, విజయ్, రాజేష్ ,శివ,మధు, వెంకట రమణ ఇంకా అనేకమంది పాల్గొనడం జరిగింది.



## సెప్టెంబరు 5 నుండి 7 వరకు శ్రీపద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు 5వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750 చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 2వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 4వ తేదీన అంకురార్పణ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 5వ తేదీ అభిషేకానంతర దర్శనం, లక్ష్మీ పూజ సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 5, 6, 7వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

**సెప్టెంబరు 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం...** శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబరు 2వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహిస్తారు.అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

## అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఓ పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పాకనాటి హరికృష్ణ. కార్యదర్శిగా పి.రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా ఆనందరావు, ఓంప్రకాష్ రెడ్డి, రాఘవులు, డాక్టర్ వెంకటేశ్వర్లు, బి రామయ్య. కోశాధికారిగా కృష్ణప్రసాద్, కార్య నిర్వహణ కార్యదర్శిగా డాక్టర్ రామకృష్ణారెడ్డి ఎంపికకాగా, మరో ఆరు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులు డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్, మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆసియా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్, ప్రపంచ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వంటి సంస్థలకు అనుబంధంగా జిల్లా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ప్రపంచ మాస్టార్ అథ్లెటిక్స్‌కు అంతర్జాతీయ, జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఉండడంతో విజేతలుస్పోర్ట్స్ రిజర్వేషన్లు పొందేందుకు అర్హులన్నారు. మాస్టర్ అథ్లెటిక్స్‌లో పాల్గొనడానికి అథ్లెట్లు సాధారణంగా 30 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలన్నారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18న జండా ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గందోడి చరణ్ రాయల్ తెలిపారు. నియోజకవర్గ నాయకుడు సోమశేఖర్ రాయల్ ఆధ్వర్యంలో కల్లూరు, సదుం, సోమల, చౌడేపల్లి, పుంగనూరు పట్టణాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన నాయకులు వీర మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఏడు పదుల వయసులోనూ.. వ్యవసాయం



- సేంద్రియ ఎరువులతో రాణింపు
- పలువురికి ఆదర్శమవుతున్న కాంతారెడ్డి
- ఉత్తమ రైతు అవార్డుకు ఎంపిక

ఆ రైతు చిన్నప్పటి నుంచే వ్యవసాయాన్ని అలవర్చుకున్నాడు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి వ్యవసాయాన్ని చేస్తూ ముందుకు వెళుతున్నాడు. ప్రస్తుతం ఆయన వయసు 7 పదులు అంటే 70 సంవత్సరాలు. నేటికీ వ్యవసాయాన్ని చేస్తూ ముందుకు వెళుతున్నాడు. 40 సంవత్సరాలు దాటిన తరువాత ప్రతి ఒక్కరు వ్యవసాయం చేయాలంటే వెనకంజ వేస్తున్న రోజులివి. అలాంటి తరుణంలో రసాయనిక ఎరువులను వాడకుండా సేంద్రీయ ఎరువులతో పలు పంటలను పండిస్తూ ఏకంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ రైతు అవార్డును అందుకున్నాడు. ఆ రైతే మర్రిపాడు మండలంలోని కంపసముద్రం గ్రామానికి చెందిన గోపవరం కాంతారెడ్డి. వివరాల్లోకి వెళితే..



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామానికి చెందిన గోపవరం కాంతారెడ్డి అనే రైతు సేంద్రియ ఎరువులతో పంటలను పండిస్తూ పలువురికి ఆదర్శమవుతున్నాడు. తనకున్న పది ఎకరాల్లో సజ్జ, జొన్న, గోధుమ, మొక్కజొన్న, రాగి తదితర పంటలను పండిస్తూ రాణిస్తున్నాడు. ఇలా పంటలను పండించడమే కాకుండా మిగతా రైతులకు కూడా తాను చేసేటటువంటి సేంద్రియ ఎరువుల వాడకాన్ని వివరిస్తూ ముందుకు వెళుతున్నాడు. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను పొందేలా సేంద్రియ ఎరువుల వాడకాన్ని



అలవర్చుకొని ముందుకు వెళుతున్నాడు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల సారవంత మైన భూములు కాస్త భూసారం తగ్గిపోతాయని రైతులకు వివరిస్తుండేవాడు. సేంద్రియ ఎరువుల వాడటం వల్ల భూములు అతి సారవంతంగా తయారవ్వడమే కాకుండా దిగుబడులు కూడా అధి కంగా వస్తాయని తోటి రైతులకు సలహాలు ఇస్తుం దేవారు. అందుకు సంబంధించి ఆ రైతును వ్యవసాయ అధికారులు గుర్తించి ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు. ఆ ఉత్తమ రైతు అవార్డును జడ్జి చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందుకోవడం జరిగింది. రైతు కాంతారెడ్డి చుట్టుపక్కల గ్రామాలలో కాకుండా మండలంలోని ఉత్తమరైతుగా పేరు పొందా రు. 70సంవత్సరాల వయసులోనూ వ్యవసాయం చేస్తున్న కాంతారెడ్డి పలువురికి ఆదర్శం అవుతున్నాడు.

## వ్యవసాయం పైన ఆసక్తి



చిన్నప్పటినుంచి వ్యవసాయంపై ఆసక్తి ఉండేది. అందువలన భూమినే నమ్ముకుని పంటలను పండిస్తున్నా.. ప్రస్తుత కాలంలో రసాయన ఎరువుల కంటే సేంద్రీయ ఎరువులతో పండించిన పంట ఎక్కువ దిగుబడులు ఇవ్వడం ఏ కాకుండా ఆరోగ్యానికి మంచిదని సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం చేస్తున్నానని, పలు రైతులకు కూడా సలహాలు ఇస్తున్నాని తెలియజేశారు.

**- కాంతారెడ్డి, ఉత్తమ రైతు**

# నామమాత్రంగా ఇంటింటి చెత్త సేకరణ




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్‌లో ఇంటింటి చెత్త సేకరణ నామాత్రంగా మారిందని పలు వురు అంటున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో నిత్యం 350 టన్నులు చెత్త సేకరణ చేయవలసి ఉంది. ఇంటింటి చెత్త సేకరణ కోసం వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి ప్రతినిత్యం రాకపోవడం విశేషం. కొన్ని ప్రాంతాల్లో నిత్యం వస్తున్నప్పటికీ మురికి వాడాల ప్రాంతాల్లో చెత్త సేకరణ వాహనాలు మొక్కుబడిగా రావడం విశేషం. ఇంటింటి చెత్త సేకరణ పై శానిటరీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇంటింటి చెత్త సేకరణ నామాత్రంగా మారిందని పలువురు అంటున్నారు. అదేవిధంగా ఇంటింటి

## ఇంటింటి చెత్త సేకరణ పై పర్యవేక్షణ కరువు

చెత్త సేకరణ కు సంబంధించి తడి, పొడి చెత్త వేరు చేయవలసి ఉన్నప్పటికీ ఒకే విధమైన చెత్తగా వాహనాల్లో వేయడం గమనార్హం. అదేవిధంగా వీధుల్లోని సైడ్ కాలవల్లో కూడా పూడికలు తీయకపోవడం తో చాలాచోట్ల మురుగునీరు పారుదలకు నోచుకోకపోవడం విశేషం. నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగానికి లక్షల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అధికారులు పర్యవేక్షణ మాత్రం కరువైందని చెప్పవచ్చు. కొన్నిచోట్ల డివిజన్లో శానిటరీ కార్యదర్శులు కూడా పర్యవేక్షణ లేకపోవడంతో పలు చోట్ల పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. నగరంలోని ప్రధాన రహదారుల మినహా, చాలా వీధుల్లో నిత్యం ఎక్కడ కూడా చెత్త తరలింపు కార్యక్రమాలు కనిపించడం లేదని పలువురు అంటున్నారు. శానిటరీ సూపర్వైజర్ లు కూడా శానిటేషన్ పై పూర్తి గా పర్యవేక్షణ లేకపోవడంతో నగరంలో ఆశించిన రీతిలో పారిశుద్ధ్యం మెరుగు పడడం లేదు. చాలాచోట్ల పారిశుధ్య అద్వానంగా ఉంది. చాలా డివిజన్లో శానిటేషన్ సిబ్బంది కొరత కూడా ఎక్కువగా ఉంది. దీంతో కొన్నిచోట్ల పారిశుద్ధ కార్మికులు పని భారంతో అల్లాడుతున్నారు. అదేవిధంగా నగరంలో పలుచోట్ల వేయవలసిన సున్నం కూడా మొక్కుబడిగా వేస్తూ కాలం గడపడం విశేషం. ఇకనైనా అధికారులు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సూర్య నేటి దినపత్రిక



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి రోజున జరిగే పండుగలు భాగంగా ఈ సంవత్సరం కూడాకృష్ణాష్టమి సందర్భంగా కావలి పట్టణంలోని పాతూరులో బొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణుని గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కావలి రూరల్ మండలం అల్లిగుంట పాలెం గ్రామంలో జరిగిన పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం రాత్రి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గం ప్రజలు అందరికీ ఉండాలని కోరుకున్నారు.



## మహాకుంభాభిషేక మహోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 12వ డివిజన్, సౌత్ రాజుపాళెం నందు సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన అష్టబంధన మహాకుంభాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనం కుటుంబ సభ్యులు, సౌత్ రాజుపాళెం ప్రజలు పాల్గొన్నారు.